Vaartha Dt 06/03/23

# మెట్రోరైల్ ఎండి ఎన్వీఎస్.రెడ్డికి సీఈవో ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రదానం



సీఈవో ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంటున్న హైదరాబాద్ మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి

**హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:**

అనేక ప్రముఖ పారిశ్రామికవేత్తలు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో సభ్యులుగా ఉన్న సీఈఓ క్లబ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బెంగుళూరులో జరిగిన 'గో బియాండ్-2023' రిట్రీట్‌లో ప్రతిష్టాత్మక 'సోషల్ (ఇంపాక్ట్) సీఈవో ఆఫ్ ది ఇయర్ అవార్డును హైదరాబాద్ మెట్రోరైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి అందుకున్నారు. ఈ అవార్డును ప్రముఖ పారిశ్రామికవేత్త హైరోకేర్ టెక్కాలజీస్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆరోగ్యస్వామి వేలుమణి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్(పీపీపీ) విధానంలో ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే ప్రాజెక్టును వినూత్నరీతిలో అమలు చేసి, హైదరాబాద్‌లోని ప్రయాణ సంస్కృతిపై ఎన్వీఎస్.రెడ్డి చేసిన సామాజిక ప్రభావాన్ని గుర్తించిన నిర్వాహక సంస్థ వివిధ రంగాలలో దేశానికి ఆయన చేసిన సేవలను ప్రశంసించింది. 40ఏళ్ళకుపైగా తన సుదీర్ఘ కెరీర్‌లో నిర్వహించిన పదవులలో ఆయన చూపిన అంకితభావాన్ని ప్రశంసించింది. ఈ అవార్డు ఎంపికలో ప్రాజెక్టు రూపకల్ప, నిర్వహణ సామర్థ్యాలను, ఇంజనీరింగ్ ఆర్థిక ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలను, ఓపెన్ మెయిండెడ్ విధానాన్ని, కవితా నైపుణ్యాన్ని ఎన్వీఎస్.రెడ్డిలో ఉన్న బహుముఖ కారణాలుగా సంస్థ పేర్కొంది. ఇదే కార్యక్రమంలో ప్రగతి ప్రింటర్స్ అధినేత 'ఇండస్ట్రీయలిస్ట్ ఆఫ్ ది ఇంయర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు.

Eenadu Dt 06/03/23

# మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక అవార్డు



డాక్టర్ ఆరోగ్య స్వామి వేలుమణి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎన్వీఎస్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'సోషల్(ఇంపాక్ట్) సీఈవో ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సీఈవోలు సభ్యులుగా ఉన్న సీఈవో క్లబ్స్ ఆఫ్ ఇండియా ఈ అవార్డును ఆదివారం బెంగళూరులో జరిగిన 'గో బియాండ్ 2023' కార్యక్రమంలో అందజేసింది. ప్రముఖ పారిశ్రామికవేత్త థైరోకేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆరోగ్య స్వామి వేలుమణి చేతుల మీదుగా ఎన్వీఎస్‌రెడ్డి అవార్డు స్వీకరించారు. ఇదే కార్యక్రమంలో ప్రగతి ప్రింటర్స్ సీఎండీ నరేంద్ర పరుచూరికి 'ఇండస్ట్రియలిస్టు ఆఫ్ ది ఇయర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్' అవార్డును ప్రదానం చేశారు.